## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TEL TEL 12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

**MANA VAARTHA**





**హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ మంగళవారం 15 జులై 2025 పేజీలు : 5 వెల : 2.00**


## శుభవార్త చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు శుభవార్త చెప్పారు. సోమవారం సూర్యాపేటలోని తుంగతుర్తిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మరో రెండు సంవత్సరాల్లో కొత్తగా లక్ష ఉద్యోగాలు సృష్టించి నిరుద్యోగులను ఆదుకునే బాధ్యతను తానే తీసుకుంటానని ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నోటిఫికేషన్లు ఇచ్చి. మళ్లీ వాళ్లే కోర్టుల్లో కేసులు వేయించి నిరుద్యోగుల జీవితాలతో ఆట ఆడుకున్నారని విమర్శించారు. అలాంటి బీఆర్ఎస్‌కు వచ్చే స్థానిక ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మమ్మల్ని మీరు గెలిపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించారు. ఇన్ని చేసిన మిమ్మల్ని లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిపించుకునే బాధ్యత తమది అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్కటంటే. ఒక్కటి కూడా బీఆర్ఎస్‌ను గెలవనీయొద్దని చెప్పారు.రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉంది. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగింది.బి ఆర్ ఎస్ పార్టీకి 10 ఏళ్లు అవకాశం ఇస్తే గోదావరి నీళ్లు తుంగతుర్తికి ఎందుకు తేలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## పట్టపగలే చోరీ 11 లక్షల నగదు, మూడు నర తులాల బంగారం అపహరణ



**-క్లోన్ టీం ఆధారంగా వివరాలు సేకరించిన పోలీసులు మెదక్ జిల్లా ప్రతినిధి నార్సింగి జులై 14...**

**(మన వార్త ప్రతినిధి నరేందర్)**నార్సింగి మండల కేంద్రంలోని జాతీయ రహదారి 44 పక్కనగల ఇంట్లో పట్టపగలు భారీ చోరీ జరిగింది. గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బొండ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి తన ఇంటికి తాళం వేసి ఉదయం తన వ్యవసాయ పనుల నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి వెల్లారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూసేసరికి తాళాలు ధ్వంసం చేసి ఉన్నాయి. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు ఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పి నరేందర్ గౌడ్ విచారణ చేపట్టారు. క్లూస్ టీంతో విచారణ చేపట్టినట్లు డిఎస్పి తెలిపారు, ఆయనతోపాటు రామాయంపేట సిఐ వెంకట్ రాజు గౌడ్, తూప్రాన్ సీఐ రంగాకృష్ణ, ఎస్సై అహ్మద్ మోహిద్దిన్ ఉన్నారు. 11 లక్షల రూపాయల నగదు, మూడున్నర తులాల బంగారం ఎత్తుకెళ్లినట్లు బాధితుడు ఆర్టీసీ డ్రైవర్ బోండ్ల శ్రీనివాస్ తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాత వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అసాంఘిక కార్యకలాపాలు..



**జమ్మికుంట, జులై 14( మన వార్త ప్రతినిధి)**

జమ్మికుంటలోని బీ ఎస్ ఎన్ ఎల్ కార్యాలయం వెనకాలా ఉన్న పాత వ్యవసాయ కార్యాలయం ఎదురుగా నిర్మాణం మధ్యలో వదిలేసిన భవనం మందుబాబులకు అడ్డా,అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోంది.రాత్రి సమయంలో బర్డే ఇతర పార్టీలు జరుగుతున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు.మద్యం సేవించి కాలి సీసాలను పగలగొట్టుతున్నారు.కార్యాలయం ఆవరణలో చెట్లు పెరిగి చిత్తడిగా తయారైంది.చాటుగా వుండటంతోయువత సిగరెట్లు కాలుస్తూ వింత చేష్టలు చేస్తూడటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.ప్రక్కనే బీసీ హాస్టల్ వుండటంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.పెట్రోలింగ్ చేస్తున్న పోలీసుల కంటపడటంలేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని,మున్సిపల్ సిబ్బంది ఏపుగా పెరిగిన చెట్లను తొలగించాలని కోరుతున్నారు.

## భార్య నుంచి భరణం కోరుతూ కోర్టు మెట్లెక్కిన భర్త



భారతీయ చట్టాలు ఆడవారికే ఎక్కువ అనుకూలంగా ఉంటాయని మగవాళ్లు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నారు. 498ఏ వంటి చట్టాల గురించి ఎన్నో ఏళ్లుగా చర్చ నడుస్తోంది.ఇక విడాకుల విషయానికి వచ్చేసరికి భర్తలకు భరణం అనేది భారంగా మారుతుందనే చర్చ ఎప్పటినుంచో నడుస్తోంది. ఎంతో మంది సంపన్నులు తమ భార్యలకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చి విడాకులు తీసుకున్న ఘటనలు చాలా ఉన్నాయి. అదే సమయంలో భార్యకు భరణం ఇవ్వడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న భర్తలూ ఉన్నారు. కొంతమంది మహిళలు దీనినే ఆయుధంగా చేసుకుని పెళ్లిళ్లు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ తరుణంలో ఓ భర్త తన భార్య నుంచి భరణం ఇప్పించాలంటూ కోర్టు మెట్లక్కడం సంచలనంగా మారింది. కింది కోర్టు ఆయన పిటిషన్ కొట్టేయగా.. హైకోర్టును ఆశ్రయించాడు. పీసీఎస్ ఆఫీసర్ జ్యోతి మౌర్య తన భర్త అలోక్ కుమార్ నుంచి విడాకులు కోరింది. ఈ నేపథ్యంలో తన భార్య నుంచి భరణం ఇప్పించాలని అతడు ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. కానీ కోర్టు ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఆ తర్వాత అతడు హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు విచారణ చేపట్టి జ్యోతికి నోటీసులు జారీ చేసింది.అలోక్ 2009లో పంచాయతీ రాజ్ శాఖలో సఫాయి కర్మచారిగా నియమితులయ్యారు. ఆయన 2010లో జ్యోతి మౌర్యను వివాహం చేసుకున్నారు. పెళ్ల తర్వాత భార్య చదువుకుంటానని చెప్పడంతో బాగా చదివించాడు. 2015లో పీసీఎస్ పరీక్షలో ఆమె అర్హత సాధించిన తర్వాత ఎస్డీఎమ్‌గా బాధ్యతలు చేపట్టింది. అప్పటి నుంచి తనతో పాటు తన కుటుంబం పట్ల ఆమె వైఖరీ మారిందని అలోక్ ఆరోపించాడు. ఆ తర్వాత తన నుంచి విడాకులు కోరిందని వివరించారు. విడాకుల పిటిషన్ పెండింగ్‌లో ఉన్న సమయంలోనే అలోక్ హిందూ వివాహాల చట్టంలోని సెక్షన్ 24 కింద భరణం కోసం దరఖాస్తు దాఖలు చేశారు. దీనిని ప్రయాగ్‌రాజ్ కుటుంబ కోర్టు తిరస్కరించింది. దాంతో అతడు హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు విచారణ చేపట్టింది. దీనిపై కోర్టు ఎటువంటి తీర్పు ఇస్తుందనేది ఆసక్తిగా మారింది.

## ప్రభుత్వ పెద్దలపై, కల్వకుంట్ల కవితపై తీన్మార్ మల్లన్న ఫైర్




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 14, (మనవార్త)** బీసి రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తనపై కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేస్తే అండగా నిలవాల్సింది పోయి కవితకు మద్దతు తెలుపు తననే విమర్శించడం సిగ్గుచేటని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. పీర్జాదిగూడలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తనపై తెలంగాణ జాగృతి జరిపిన దాడిని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా స్వాగతించలేదు. కానీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇతర కాంగ్రెస్ పెద్దలు ప్రెస్ మీట్ పెట్టి మరీ కవితకు అండగా నిలిచారని ఇంతకన్నా దరిద్రం ఇంకేం ఉంటుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి కల్వకుంట్ల కవితకు అనధికారిక ఒప్పందం నడుస్తుందని, ఇటీవల ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగినప్పుడే కవిత సైతం మంత్రిగా ప్రమాణం చేసే అవకాశం ఉండే ఇది నిజమో కాదో కాంగ్రెస్ పెద్దలు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని జోస్యం చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే ఆర్డినెన్స్ రాకంటే ముందే కవిత సంబరాలు చేయడం కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఆమెకు అండగా నిలవడం చూస్తుంటే కవిత కాంగ్రెస్ మిలాకత్ కావడం అని స్పష్టమవుతుందన్నారు.మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి ఎమ్మెల్సీ కవిత ఆదేశాల మేరకు పనిచేస్తున్నాడని, తనపై దాడి జరిగితే తనపైనే కేసులు నమోదు చేయడం ఏంటని ప్రశ్నించారు. సిఐ గోవింద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిసిపికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయంపై బీసీ కమిషన్ సైతం స్పందించిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

**epaper**

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## ఉరి వేసుకొని యువడాక్టర్ ఆత్మహత్య



**హసన్ పర్తి జులై 14(మనవార్త ప్రతినిధి):** ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వల్ల ఒక యువ డాక్టర్ బలైన ఘటన ఆదివారం రాత్రి హసన్ పర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఇన్ స్టాగ్రామ్ లో ఓ డాక్టర్ ఓ అమ్మాయితో పరిచయమై అది కాస్తా ప్రేమగా మారింది.ఈ రీల్స్ వల్ల భార్యా భర్తలైన ఇద్దరు డాక్టర్ల మధ్య చిచ్చు రగుల్చుకుంది.బుట్టబొమ్మ అనే ఐడితో రీల్స్ చేసే అమ్మాయి వల్ల ఓ యువ డాక్టర్ ఆమె మోజులో పడడంతో,అది తన భార్యకు తెలువగా ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. గత 8, 9 నెలల నుండి డాక్టర్ సృజన్ సోషల్ మీడియా ద్వారా పరిచయమైన బానోత్ శృతితో చనువుగా ఉంటూ అక్రమ సంబంధం పెట్టుకొని తన భార్యను శారీరకంగా మానసికంగా వేధించేవాడు.తన బిడ్డ డాక్టర్ ప్రత్యూష మృతికి కారణమైన తన అల్లుడు డాక్టర్ అల్లాడి సృజన్,అల్లాడి మధుసూదన్,అల్లాడి పుణ్యవతి, భానోతు శృతి నలుగురు వ్యక్తులపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మృతురాలి తల్లి తంజావూరు పద్మావతి హసన్ పర్తి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్ పర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ వి చేరాలు తెలిపారు.



## వివిధ కాలనీలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 14, (మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ లోని రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2, దేవేందర్ నగర్, బతుకమ్మ బండ కాలనీవాసుల విన్నపం మేరకు ఇబ్బందికరంగా ఉన్న రోడ్ల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి రావి నారాయణరెడ్డి నగర్ ఫేస్-2 రోడ్ నెంబర్ 6,7,8,9 లో 84 లక్షలతో మరియు దేవేందర్ నగర్ లో ఎంఆర్వో ఆఫీస్ నుండి దేవేందర్ నగర్ చౌరస్తా వరకు 34 లక్షలతో మరియు బతుకమ్మ బండ పలు బస్తిలలో 32 లక్షలతో నూతన సిసి రోడ్లను మంజూరు చెప్పించడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతన సిసి రోడ్లు మంజూరైన కాలనీలలో పర్యటించి ఆయా బస్తీలను పర్యవేక్షించారు. అనంతరం కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కారించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, సాయి ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పుల్లమ్మ, జహంగీర్, మహేష్, ధర్మారావు, రమేష్, శ్రీనివాస్ రావు, మల్లేశ్, లోకనాధం, సురేష్, మహేష్, జగన్నాధం, లక్ష్మణ్ రావు, రఘుపతి, రాము, సతీష్, మన్మధరావు, అప్పన్న, శివప్పా, ఎల్లారెడ్డి, గొలుసుల రమేష్, సంగయ్య, నరేందర్ రెడ్డి, యాదగిరి, ఏజాజ్, భాస్కర్, బురాన్, హనీఫా ఫాతిమా మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ చైతన్య విద్యార్థులని సత్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



**కూకట్పల్లి జూలై 14 మన వార్త ప్రతినిధి**
సర్దార్ పటేల్ నగర్ శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల లో చదువుతున్న పలువురు విద్యార్థులు అంతరిక్ష వైజ్ఞానిక యాత్ర( నాసా యు ఎస్ ఎ) ను విజయవంతంగా పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన సందర్భంగా యం.ఎల్. ఎ మాధవరం కృష్ణారావు గారిని కలిసి విద్యార్థులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారావు విద్యార్థులు సాయి లహరిక, శ్యామ్ స్వరూప్ లను సత్కరించారు. అనంతరం యం.ఎల్. ఎ మాట్లాడుతూ అంతరిక్ష వైజ్ఞానిక యాత్ర గురించి మాట్లాడుతూ పిల్లలలో విజ్ఞానపరంగా అభివృద్ధి సాధించడానికి ఇది ఒక చక్కని అవకాశం అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులను ప్రోత్సహించి పంపినందుకు తల్లిదండ్రులను, నాసా ఇంచార్జ్ నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి , సుభాషిణి , ఎ జి ఎం శివరామకృష్ణ, ఆర్ ఐ పద్మజ, కో ఆర్డినేటర్స్ మురళీకృష్ణ ,వేంకటశివ ,డీన్ మరియు ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారునికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును



**-అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి...**
**కుత్బుల్లాపూర్, జూలై 14,(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ బాపు నగర్ వాసులు పరిపటి అజితకి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- ల ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాపు నగర్ వాసులు పరిపటి అజితకి - రూ 60,000/- ల సిఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాన్ని (చెక్కు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎం సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో కూల్చివేత పనుల పరిశీలన, గోశాల పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండాలి..



**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**
**వేములవాడ , జూలై 14 (మన వార్త ప్రతినిధి, నందు రావు)**
వేములవాడ మున్సిపల్ పరిధి లోని తిప్పాపూర్ లో నిర్మాణాల కూల్చివేత పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న పలు నిర్మాణాలను అధికారులు సోమవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రోడ్డు నిర్మాణంతో భక్తులు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు. గోశాలలో ఆకస్మిక తనిఖీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాలలోని జీవాలు, ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గోశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల నియమించిన సిబ్బందికి డ్రెస్ కోడ్ వారి పేర్లతో ఉండాలని సూచించారు. జీవాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో పాఠాలు చదివించి. తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మల్లు రవి పుట్టినరోజు వేడుకల్లో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు



**పెబ్బేరు. జూలై 14 (మన వార్త ప్రతినిధి)**
నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పుట్టినరోజు సందర్భంగా సోమవారం వారి నివాసంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, గంధం రాజశేఖర్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యాపర్ల రాంరెడ్డి, దయాకర్ రెడ్డి, సైకిల్ సత్యనారాయణ, సద్దాం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిగ్రామంలో. అమ్మ పేరుతో. మొక్కలునాటేకార్యక్రమంనిర్వహించాలి



**-భగవంతు యాదవ్ వనపర్తి జిల్లా ధార్మిక సెల్ ఎండోమెంట్ కో కన్వీనర్...**
**పెబ్బేరు. జులై 14 (మనవార్త ప్రతినిధి)**
ఈరోజు పెబ్బేరు మండలం రంగాపురం. మరియు బునాదిపురం గ్రామంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ధార్మిక సెల్ ఎండోమెంట్ ఆధ్వర్యంలో వనపర్తి ధార్మిక సెల్ ఎండోమెంట్ కో కన్వీనర్ భగవంతు యాదవ్ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది దేవస్థానంలో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో దేవస్థానం సన్నిధిలో మరియు గ్రామీణఉపాధి కూలీలతో కలిసి చెట్లు నాటడం జరిగింది అనంతరం వారిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిరంతరం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఉపాధి కూలీలు పెంచి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కల్పిస్తూ ప్రతి కూలి పని చేసే వ్యక్తులకు కూలి వేతనాలు పెంచడం జరిగిందని ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి కుటుంబానికి 5 లక్షల ఉచిత వైద్యభీమా అమలవుతుందని కూలి చేసే ప్రతి వ్యక్తికి లేబర్ ఇన్సూరెన్స్ జీవనజ్యోతి ద్వారా పోస్టల్ డిపార్ట్ బ్యాంకుల ద్వారా ఇన్సూరెన్స్ లు కల్పించడం జరిగిందని పీఎం కిషన్ ద్వారా సంవత్సరానికి రైతులకు నేరుగా అకౌంట్లోకి 6000 రూపాయలు ఇస్తున్నారని కేంద్ర పథకాలుద్వారా వస్తున్నాయని వారన్నారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి . బూత్ అధ్యక్షుడు సత్యం. బొగ్గరవి సత్యాలు. రాములు. శేషన్న. గ్రామ రైతులు పాల్గొన్నారు

# సర్పంచ్ ఎన్నికలు వద్దు



**- బుగ్గారం ప్రజా క్షేత్రంలో.....**
**-పంచాయతీ లెక్కలు తేల్చండి...**
**- ఎన్నికలు నిర్వహించండి...**
**- జిల్లా కలెక్టర్ కు "చుక్క గంగారెడ్డి" విజ్ఞప్తి...**
**జగిత్యాల జిల్లా: జులై 14 మన వార్త ప్రతినిధి (తోవీటి వెంకటస్వామి)**
బుగ్గారం గ్రామ పంచాయతీ లెక్కలు తేల్చి దోషులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునే దాకా బుగ్గారం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించ వద్దని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు సీనియర్ ఉద్యమకారుడు, తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞాపన పత్రం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి సి. హెచ్. మదన్ మోహన్ ను పిలుచుకొని ప్రజావాణి వేదికగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగేమా బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంలో బాధ్యులందరి మీద మా (చుక్క గంగారెడ్డి) పిర్యాదు మేరకే... పోలీస్ అధికారులతో.. "క్రిమినల్ కేసులు" నమోదు చేయించి, దుర్వినియోగమైన ప్రజా ధనం మొత్తం రికవరీ చేయాలని కోరారు. "ప్రత్యేక నిఘా విభాగం" అధికారుల ద్వారా బుగ్గారం ప్రజా క్షేత్రంలో%ా% బహిరంగ సభ ఏర్పాటు చేసి జి.పి. నిధుల లెక్కలు బహిర్గతం చేసి, "తగు కట్టుదిట్టమైన సమగ్ర విచారణ జరిపించి" వాస్తవాలను వెలికి తీసి, పూర్తి దుర్వినియోగాన్ని బయట పెట్టి బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి పరిస్థితులు భవిష్యత్ లో మరెక్కడా కూడా జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి 20 అంశాలతో కూడిన విజ్ఞప్తి చేశారు. అప్పటి దాకా మా "బుగ్గారం గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు" నిర్వహించ వద్దని ప్రత్యేకంగా తమరిని వేడుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రం లో చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల సమయంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టు ను ఆశ్రయించి "ఎన్నికలపై స్టే ఆర్డర్" తెస్తామని చుక్క గంగారెడ్డి స్పష్టం చేశారు.

## సింగరేణి గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణ



**-ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఏఐటీయూసీ నాయకులు...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 14( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న ఫారెస్ట్ విభాగం పరిధిలోని గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి మేరకు సీఎంపీఎఫ్ పాస్ పుస్తకాలను అప్డేట్ చేసి, పంపిణీ చేసేందుకు కృషిచేసిన సీఎంపిఎఫ్ అధికారులకు, ఫారెస్ట్ విభాగం అధికారులకు ఏఐటీయూసీ నాయకులు కృతజ్ఞతలుతెలియజేశారు. సోమవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లోని చిల్డ్రన్ పార్క్ వద్ద ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాపర్ ల సమక్షంలో గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు అప్డేట్ కాకుండా పెండింగ్ లో ఉన్న సమస్యపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు దాపాలుగా సీఎంపిఎఫ్ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళనల చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే సీఎం పిఎఫ్ అధికారులు మరియు సింగరేణి ఫారెస్ట్ అధికారులు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలను అప్డేట్ చేసినట్లుగా తెలిపారు. భవిష్యత్తులో ఆన్లైన్ ద్వారా సీఎంపిఎఫ్ సమాచారం పూర్తిస్థాయిలో అందరికీ అందుబాటులో ఉండేటట్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సూపర్వైజర్ రాము, నాయకులు శివ, ప్రమీల, స్వరూప, లక్ష్మి, భాగ్య, కిరణ్, పార్వతి, వెంకటేశ్వర్లు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ లైన్ కేంద్ర నాయకులు చంద్రశేఖర్ వర్ధంతి సభను జయప్రదం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 14 (మన వార్త ప్రతినిధి )**
సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం.),
అఖిల భారత ఐక్య రైతు సంఘం(ఏ ఐ యూ కే స్) జాతీయ నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు కోరారు. చంద్రశేఖర్ వర్ధంతి సందర్భంగాపార్టీ రాష్ట్ర కమిటీ ముద్రించిన గోడ పత్రికలను సోమవారం కొత్తగూడెం రైటర్ బస్తి లో కార్మికుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ నెల 16 న ఇల్లందులో చంద్రశేఖర్, ఎల్లన్న, యాదగిరి లస్మారక స్థూపావిష్కరణ, ప్రదర్శన, వర్ధంతి సభ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఏర్పాటు తర్వాత దేశవ్యాప్త ప్రచార ఉద్యమం లో పాల్గొన్నాడని, ఢిల్లీని చుట్టుముట్టిన రైతాంగ ఉద్యమం లో నెలల తరబడి పాల్గొని చురుకైన పాత్ర పోషించారన్నారు. రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కె.జి. రామచందర్, కెచ్చెల రంగయ్య, కె. రమ, పాయం చిన్న చంద్రన్న, ఇల్లందు మాజీ ఎమ్మెల్యేగుమ్మడి నర్సయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, రాష్ట్ర నాయకులు నాయిని రాజు, డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, రాయల చంద్రశేఖర్ జీవిత సహచరి విమల తదితరులు ప్రసంగిస్తారని గోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు మేడుదుల రాజశేఖర్ కార్మికులు రామక్రిష్ణ, పోశం, జవహర్ లాల్, సంధ్య, రాము, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## మన ప్రగతి దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా కత్తి బాలకృష్ణ



**-మన ప్రగతి సీఈఓ చేతులు మీదుగా...**

**-డైరీ ట్యాగ్ ఐడి కార్డ్ అందుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 14 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన ప్రగతి స్టాప్ రిపోర్టర్గా కత్తి బాలకృష్ణను సీఈవో మేదరబోయిన శ్రీనివాస్ చేతుల మీదుగా ఐడి కార్డ్ ట్యాగ్ డైరీ ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ అక్షరం ఆయుధమని కలం కత్తి కంటే పదునైనదని అనునిత్యం అధికారులకు ప్రజలకు మధ్య వారధిగా నిలబడుతూ వార్తలను సేకరిస్తూ న్యాయాని బద్ధతతో పనిచేయాలని అక్షర జ్ఞానంతో ప్రజలను మేల్కొల్పాలని ఈ సందర్భంగా అయన అన్నారు

## అక్రమ ఇసుక మాఫియా ను అరికట్టాలి సిపిఎం డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 14 (మన వార్త ప్రతినిధి )**

సుజాతనగర్:-కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల వేపల గడ్డ గ్రామంలో ఎదుర్ల వాగు దగ్గర ఉన్న స్మశాన వాటిక స్థలంలో ఇసుక మాఫియా అడ్డాగా మారిందని దీన్ని అధికారులు వెంటనే అరికట్టాలని సీపీఐ ఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ ఎం ఆర్ ఓ నీ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సుజాతనగర్ ఎం ఆర్ ఓ కి ఈ అక్రమ ఇసుక తవ్వకాలను రవాణా చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఇసుక రవాణా ను అధికారులు అడ్డుకోకపోతే వారే ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున దీనిపై ధర్నా రాస్తారోకో చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లగోపు.పుల్లయ్య,ఉడుగుల శ్రీకాంత్,బచ్చలికూర శ్రీను, శ్రీధర్ రాజు,కొంపల్లి అయిలయ్య, నాగరాజు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

## నానో యూరియాతో రైతుకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు



**-ఇన్చార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ...**

**-రామాయంపేట...**

**జూలై 13 (మన వార్త ప్రతినిధి నరేందర్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పంటల్లో నానో యూరియా వాడాల్సిందిగా వ్యవసాయ శాఖ నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిందిగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించడంతో రామయంపేట మండల పరిధిలో రామయంపేట పట్టణ శివారులో పోచమల్ల రమేష్ వ్యవసాయ క్షేత్రంలో వరి పంటపై పై నానో యూరియా వాడకంపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ నానో యూరియా ఒక ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూప ఎరువు ఇది ముఖ్యంగా సాంప్రదాయంగా గుళికల రూపంలో వాడుతున్నటువంటి యూరియాతో పోలిస్తే తక్కువ ధర మరియు పనితనం చాలా రెట్లు ఎక్కువ ఉన్న నేపథ్యంలో రైతులకు ఈ నానో యూరియా వాడకంపై విస్తృతంగా వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నామని ముఖ్యంగా నానో యూరియా అనేది ద్రవరూపంలో ఉన్నటువంటి ఎరువు దీన్ని పిచికారి చేయడం ద్వారా పత్ర రంధ్రాల ద్వారా నేరుగా మొక్కలోకి వెళుతుంది సాంప్రదాయ పద్ధతిలో యూరియాను వెదజల్లడం ద్వారా నీటిలో కరిగి చాలావరకు వృధా అవుతుంది. అదే విధంగా కొంతమేరకు గాలిలో ఆవిరి రూపంలో వృధా అవుతుంది. తద్వారా రైతుకు తాను వేసిన ఎరువులో కేవలం 30 నుండి 40 శాతం ఎరువు మాత్రమే మొక్క వేర్ల ద్వారా శోషిస్తుంది దీని ద్వారా రైతుకు ఎరువులు వృధా అవ్వడంతో పాటుగా అదనపు ఖర్చు అవుతుంది అదేవిధంగా నేలలో మోతాదుకు మించి ఎరువులు వాడడం ద్వారా కాలుష్యం ఏర్పడుతుంది వీటన్నిటికీ పరిష్కారంగా నూతన సాంకేతిక విధానం అయినటువంటి నానో టెక్నాలజీ ద్వారా రూపొందించినటువంటి నానో యూరియా వాడకం వల్ల రైతుకు ఖర్చు తగ్గుతుంది దీని ధర కేవలం 225 రూపాయలు మాత్రమే ఎకరాకు 500 మిల్లీలీటర్ల నాను ఎరువు ఒక దఫా పిచికారికి సరిపోతుంది ఈ 500 మిల్లీలీటర్ల నానో ఎరువు ఒక బస్తా సాంప్రదాయ పద్ధతిలో ఉన్నటువంటి యూరియా కు సమానం, దీన్ని పిచికారి చేసుకోవడం అతి సులువు కేవలం 500 మిల్లీలీటర్ల నానో యూరియా ప్లాస్టిక్ బాటిల్ ను అతి సులువుగా పొలం కు తీసుకెళ్లవచ్చు ఈ నానో యూరియాలో మిగతా పురుగు మందులతో కలిపి పిచికారి చేసుకునే సౌలభ్యం కూడా కలదు నానో యూరియాను పంటలపై పిచికారి చేసినప్పుడు ఈ ద్రావణం 90 శాతం వరకు మొక్కలలోకి వెళ్లడం ద్వారా సమర్థవంతంగా పనిచేసే మొక్కల యొక్క దిగుబడిలో ప్రధాన పాత్ర పోషిస్తుంది కావున రైతులు తప్పనిసరిగా తమ పంట కాలంలో ఒకసారి తప్పనిసరిగా నానో యూరియాను వాడాల్సిందిగా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం ఈ కార్యక్రమంలో వ్యవసాయం అధికారి ప్రవీణ్ కుమార్ తో పాటుగా రైతులు పాల్గొన్నారు .

## జాతీయస్థాయి టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్లో విద్యార్థుల ఘన విజయం



**మల్యాల, జులై 14(మన వార్త ప్రతినిధి)**

మల్యాల కేంద్రంలోని శ్రీ వాగ్దేవి పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి టెన్నిస్ క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించారు. అండర్ 14 ఆంధ్రప్రదేశ్ పైన, అండర్ 17 తమిళనాడు పైన విద్యార్థులు విగ్నేష్, జేమ్స్, ఆర్యన్, గౌతమ్, మాధవ్ లు ఘన విజయం సాధించారు. దీనికి కోచ్ గ వ్యవహరించిన వ్యాయామ ఉపాధ్యాయుడు అక్షయ్ కుమార్ ను శ్రీ వాగ్దేవి స్కూల్ కరస్పాండెంట్ పోకల నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న అశోక్




**జహీరాబాద్, జులై 14 (మన వార్త):** ఎమ్మెల్సీ అమీరోద్దిన్ చేతుల మీదుగా పుగట్ నగర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు అశోక్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. తెలంగాణ ఉర్దూ అకాడమీ హైదరాబాద్ జిద్దా 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సాలర్ ఇ మిల్లాత్ మెమోరియల్ ఆడిటోరియం లో కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏటా ఉత్తమ విద్యార్థులను, ఉపాధ్యాయులను ఎంపిక చేసి అవార్డులతో సన్మానిస్తారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం పుగట్ నగర్ లో ఎస్ ఏ తెలుగు ఉపాధ్యాయులుగా ఉంటూ ఎఫ్ఏసి ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న నాగారపు అశోక్ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయ్యారు. తనలో ఉన్న సేవా భావంతో ఉదయం పాఠశాల సమయం కంటే ముందే హాజరవుతారు. పాఠశాలను క్రమ శిక్షణగా నడుపుతూ, పాఠశాల ఆవరణలో చెట్ల పెంపకం, కిచెన్ గార్డెనింగ్ వంటి కార్యక్రమాలు భాధ్యతాయుతంగా నిర్వహిస్తున్నారు. వారి బాధ్యతాయుత విధులను గుర్తించి ఎమ్మెల్సీ అమీరొద్దీన్ అశోక్ ను సన్మానించి అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిర్జా ఖలేద్ బేగ్, యండి మజీద్, సీనియర్ జర్నలిస్టు మిన్హాజ్, యండి షఖీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనను అభిమానించిన ప్రతి ఒక్కరికీ అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ బుగ్గారం మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్సై సతీష్కి సన్మానం



**జగిత్యాల జిల్లా: జూలై 14 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి ):**

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బుగ్గారం మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా బుగ్గారం మండలానికి విచ్చేసిన ఎస్సై సతీష్ ని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ మండల అధ్యక్షులు మెడవెని శ్రీధర్ నేతృత్వంలో మండల కమిటీ సభ్యులందరూ కలిసి ఎస్సై సతీష్కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మేడవెని శ్రీధర్ మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సతీష్కి తమ పార్టీ తరపున స్వాగతం పలికారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఆయనకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి పలీకొండ అనిల్ , దొనకంటి అనిల్ పార్టీ ఉపాధ్యక్షులు మందపల్లి శ్రీనివాస్ బండారి సత్తయ్య కప్పల నరేష్ పెరిక తిరుపతి కార్యదర్శి మామిడాల నరేష్ కోశాధికారి వరకాపురం సతీష్ బూత్ అధ్యక్షులు చిట్ల సునీల్ గోలి లింగారెడ్డిపార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు, మురికి కాలువలు నిర్మించాలని ఎంపి కి వినతి



**-సానుకూలంగా స్పందించిన ఎంపి...**

**జహీరాబాద్, జులై 14 (మన వార్త):** జహీరాబాద్ పట్టణ పరిధిలోని జర్నలిస్ట్ కాలనిలో రోడ్లు, మురికి కాలువలు నిర్మించాలని ఏపీయూడబ్ల్యూజే జహీ రాబాద్ డివిజన్ కన్వీనర్ సిద్ధన్న పటేల్, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొహమ్మద్ మినాజ్, జె శ్రీనివాస్ రెడ్డిలు ఎంపీ సురేష్ కుమార్ షట్కార్, ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రశేఖర్ కు వినతి పత్రాలు అందించారు. కాలనీ ఏర్పాటై మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు రోడ్డు, మురికి కాలువలు లేవనీ, వర్షం పడితే వీధి బురద మయంగా మారుతోందని నాయకులకు జర్నలిస్టులు మొర పెట్టుకున్నారు. జర్నలిస్టుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కాలనీలో రోడ్డు, మురికి కాలువ నిర్మించాలని టియు డబ్ల్యూజె నాయకులు ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు సత్యనారాయణ రెడ్డి, రాజేష్, బస్వరాజ్ మహబూబ్ గోరి, శంషుద్దీన్ ఏజాజ్ బాషా, నషీర్, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ..



**-నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు...**

**వేములవాడ , జూలై 14 (మన వార్త ప్రతినిధి నందు రావు)**ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక ధరలు పెరగకుండా నియంత్రించాలని అన్నారు.ఇసుక సమస్య లబ్దిదారులకు రాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు. వార్తా పత్రికలో ఇసుక 6 వేలకు అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీని పై మండల స్థాయిలో తహసిల్దార్ లు దృష్టి సారించాలని,లబ్దిదారుల పై రవాణా ఖర్చు మినహా ఇసుక కొనుగోలు నిమిత్తం ఎటువంటి భారం పడటానికి వీలు లేదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద అధిక ధరలకు ఇసుక ఎవరు విక్రయిస్తున్నారో విచారించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జర్గకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక రవాణా కోసం తీసుకుంటే సమాచారం అందించాలని, అటువంటి వారి వారి పై పోలీస్ కేస్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి మోరం ఎంత అవసరం అవుతుందో పక్కా లెక్కలు వేయాలని అన్నారు. సిరిసిల్ల, వేములవాడ లో మోరం అక్రమ రవాణా జర్గకుండా చూడాలని అన్నారు.నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇసుక, మోరం కేటాయింపు చేయాలని అన్నారు.మండల అధికారులు సెలవు రోజుల్లో హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని , ఏదైనా వ్యక్తిగత పని పై ఉండలేకపోతే ప్రత్యామ్నాయ అధికారి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు లబ్దిదారుల ఉంటే వారి ట్రాక్టర్ లను కూడా ఉపయోగించి ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక, మోరం తరలింపు అనుమతుల మేరకు మాత్రమే జరగాలని, అనుమతి పత్రాలు లేనిది జర్గడానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నోటి మాట తో ఇసుక, మోరం తరలించడానికి వీలు లేదని, సరియైన అనుమతి పత్రాలతో మాత్రమే రవాణా చేయాలని లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, జెడ్పీ సి.ఈ.ఓ. వినోద్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు , సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## సోలార్ సిసి కెమెరా అందజేసిన కాంగ్రెస్ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్..




**వీణవంక,జులై 14( మన వార్త ప్రతినిధి):**

వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కోరిక మేరకు సోమవారం సోలార్ సిసి కెమెరాను అందజేశారు. అనంతరం మద్దుల ప్రశాంత్ పటేల్ మాట్లాడుతూ.. నేర పరిశోధన విభాగంలో ప్రముఖ పాత్ర వహించేవి సిసి కెమెరాలను, గ్రామ గ్రామాన అనుకోని ప్రమాదాలు, దొంగతనాలు, కొట్లాటలు, యాక్సిడెంట్లు జరుగుతున్నాయని, ప్రమాదాలను ఎప్పటికప్పుడు నివారించేందుకు, దొంగలను పట్టుకునేందుకు, నిఘా నేత్రాలు, ప్రజలకు రక్షణ కవచాలుగా పనిచేస్తూ, ప్రముఖ పాత్ర వహిస్తాయని, పోలీసులకు నిఘా నేత్రాలు నేర పరిశోధనలో సహకరిస్తాయని, అప్పుడే బాధితులకు తక్షణ న్యాయం చేయకుతుందన్నారు. సోలార్ సిసి కెమెరా అందజేసిన మద్దుల ప్రశాంత్ పటేల్ కు ఎస్సై ఆవుల తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్ పటేల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకువాకింగ్‌స్టిక్స్ అందజేత..



**–తెలంగాణ ఉద్యమకారులు టీజీ మహేష్...**

**దేవరకద్ర,జులై 14(మన వార్త ప్రతినిధి)**

వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ఈదులబావి తాండ లో తెలంగాణ ఉద్యమకారులు టీజీ మహేష్ ఆధ్వర్యంలో నడవడానికి చేతకాని వృద్ధులకు వాకింగ్ స్టిక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్,బొజ్యా నాయక్, నాయక్,లింగా నాయక్,మరియు గ్రామ నాయకులు యువకులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం..



**జమ్మికుంట, జులై 14( మన వార్త ప్రతినిధి):**

మంచిర్యాల్ జిల్లా లక్షెట్టిపేట్ పట్టణము నుండి ఇంటింటా హనుమాన్ చాలీసా నిత్య పారాయణం చేస్తూ 4223 వ రోజు సందర్భంగా సుమారుగా 12 సంవత్సరాల నుండి హనుమాన్ చాలీసా భక్త బృందం జైన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు కమిటీ సభ్యులు నాగేష్ రాంరెడ్డి,పరమేశ్వర్ ఆలయ సిబ్బంది మోహన్, ప్రవీణ్ ఆలయ అర్చకులు వంశీధరచార్యులు, నవీన్ శర్మ పాల్గొన్నారు. హనుమాన్ చాలీసా పారాయణం చేసారు. ఈ సందర్భంగా వచ్చిన భజన భక్తులు మాట్లాడుతూ మాకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు రాములవారి దర్శనం చేసుకుని హనుమాన్ పారాయణము జైశ్రీరామ్, రామ లక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి జై అంటూ హనుమాన్ పారాయణంతో దేవాలయం అంత రామ నామాలతో ప్రతిధ్వనించడం జరిగింది. అనంతరం ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ సుమారుగా 130 కిలోమీటర్లు దూరం నుండి వచ్చిన హనుమాన్ భక్త బృందానికి దేవుని కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలుతో ఉండాలని అభినందిస్తూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శించుకున్న వారికి దేశంలో ఎక్కడి నుండి వచ్చిన భక్తులకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృప కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు చేపట్టాలి...



**–వివిధ ప్రాంతాల ప్రజల నుండి 70 అర్జీల స్వీకరణ...**

**–సంబంధిత అధికారులకు సూచించిన జిల్లా రెవెన్యూ,స్థానిక సంస్థల కలెక్టర్లు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 70 అర్జీలను , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 57 , జిల్లా పంచాయతీ శాఖ 3 , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 3 , సర్వే ల్యాండ్స్ 2 , కోపరేటివ్ , ఎలక్ట్రిసిటీ , మున్సిపాలిటీ , జిల్లా సంక్షేమ శాఖ , సివిల్ సప్లై శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సునంద , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు తక్కువ ధరలకు మెటీరియల్ పంపిణీ చేయాలి....



**–జిల్లా రెవెన్యూ..స్థానిక సంస్థల కలెక్టర్లు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 14 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇటుక , ఇసుక , కంకర , ఇనుము , సిమెంట్ తదితర మెటీరియల్ సాధ్యమైనంత వరకు తక్కువ ధరలకు ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు కోరారు. సోమవారం రోజు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఇటుక బట్టి యాజన్యులు , ఇసుక డీలర్లు , మేస్త్రీలు , సిమెంటు డీలర్స్ , స్టోన్ క్రషర్స్ యాజమానులు , ఐరన్ , స్టీల్ ఇండస్ట్రీ షాపుల యాజమానులతో అదనపు కలెక్టర్లు సమావేశం నిర్వహించి చర్చించారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి సంబంధిత యాజమానులు , డీలర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన మెటీరియల్ తక్కువ ధరలకు ఇచ్చి సహకరించాలన్నారు. మీ యొక్క మండలాల్లో ఆర్డీవో , తహసిల్దార్ , ఎం.పి.డి.ఓ , సంబంధిత అధికారుల సమక్షంలో అందరూ తీర్మానం చేసిన రేటుకు అమ్మే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు 5 లక్షలు మంజూరు చేస్తున్నందున తదనుగుణంగా నిర్ణిత ఖర్చులో మెటీరియల్ కొనుక్కోవాల్సి వస్తుందన్నారు. ఇంటి నిర్మాణం కొరకు అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు వీలైతే అప్పు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులకు సహకారం అందించాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. మేస్త్రిలు కూడా వీలైనంత తక్కువ ధరకే పేద ప్రజలకు ఇల్లు కట్టాలని సూచించారు. పేద కుటుంబాల ఇండ్ల నిర్మాణం కోసం సహాయం చేస్తే ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మేస్త్రీలు కూడా మీ వంతు సహకారం అందించాలన్నారు. ఈ సమావేశంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి , హౌసింగ్ బిడి విజయసింగ్ , ఏడి మైనింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ సెంటర్ ను తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ..



**జమ్మికుంట, జులై 14( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట పట్టణంలోని ఫిజియోథెరపీ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తన బృందంతో కలిసి తనిఖీ చేశారు.జమ్మికుంట పట్టణంలో ఒక ఫిజియోథెరపీ సెంటర్ రిజిస్ట్రేషన్ కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అప్లై చేసుకోగా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు హుజరాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ చందు ఫిజియోథెరపీ సెంటర్ ను తనిఖీ చేశారు.తనిఖీ లో భాగంగా డి ఆర్ ఏ ఆక్ట్ ప్రకారం ఫిజియోథెరపీ సెంటర్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. నివేదికను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపడం జరుగుతుందని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తెలిపారు,హుజురాబాద్ డివిజన్లోని ప్రైవేట్ హాస్పిటల్ లు రిజిస్ట్రేషన్ లేకుండా నడిపిస్తే డి ఆర్ ఏ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత పటేల్,జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ జన్మదిన సందర్భంగా నోట్ బుక్స్ పంపిణీ...




**ఇల్లంతకుంట జూలై 14 (మన వార్త ప్రతినిధి):**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఇల్లంతకుంట మండలం వంతడుపుల గ్రామంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మండల బీజేపీ ఉపాధ్యక్షుడు,వంతడుపుల బూత్ అధ్యక్షులు చిమ్మనగొట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులు విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిమ్మనగొట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని,ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుతోనే మంచి భవిష్యత్తు ఉంటుందని,ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వప్న రాణి,ఉపాధ్యాయురాలు సరిత,అంగన్వాడి ఉపాధ్యాయులు పద్మశ్రీ,విజయలక్ష్మి,బీజేపీ మానకొండూరు అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బత్తిని స్వామి,తిప్పారపు శ్రవణ్,కాట్నపల్లి రవీందర్ రెడ్డి,మిట్టపల్లి మధు,సంతోష్ కుమార్,దుర్మట్ల కనకయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఏజెంట్ కుటుంబానికి భరోసా...




**–వనపర్తి బ్రాంచ్ యూనియన్ తరపున 25వేల ఆర్థిక సాయం...**

**పెబ్బేరు.జూలై14 (మన వార్త ప్రతినిధి)**

గోపాల్ పేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ శంకర్ ప్రసాద్ బైక్ ప్రమాదంలో ఆదివారం మృతి చెందగా ఆయన కుటుంబానికి వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లియాఫీ యూనియన్ నాయకులు చెన్నారం గ్రామంలో ఆయన నివాసానికి వెళ్లి సోమవారం మృతుడి భార్య వరలక్ష్మి,కి 25వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వనపర్తి బ్రాంచ్ లియాఫి సంఘం అధ్యక్షుడు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్ శంకర్ ప్రసాద్ 30 సంవత్సరాలుగా ఎల్ఐసి ఏజెంట్ గా పనిచేస్తున్నాడని బైకు ప్రమాదంలో అతడు అకాల మరణంతో ఆ కుటుంబం దుర్భర పరిస్థితి ఉండడంతో లియాఫి యూనియన్ తరపున తమ వంతుగా సాయంగా 25వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో లియాఫి యూనియన్ తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. మృతుడికి భార్య,ఇద్దరు కుమార్తెలు,కుమారుడు ఉన్నారు. కార్యక్రమంలో వనపర్తి బ్రాంచ్ లియాఫి యూనియన్ కార్యదర్శి రాజశేఖర్,కోశాధికారి ప్రభాకర్,గౌరవాధ్యక్షులు ఇందిరామన్యం,జోనల్ లీడర్ నరేందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ నరోత్తం రెడ్డి,డివిజన్ లీడర్ కే.కృష్ణ,కల్చరర్ నెంబర్ నరసింహస్వామి,సుబ్బయ్య పాల్గొన్నారు

# మొలంగూర్ లో రజకుల ధోబిగాడ్ భూమిలో ఇల్లు నిర్మాణ పనులు



**–జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రజక సంఘం నాయకులు...**

**శంకరపట్నం:జూలై14(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో గతంలో ధోబిగాడ్ ఉన్న స్థలంలో ఇల్లు నిర్మిస్తున్నారని సోమవారం రజక సంఘం నాయకులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.స్పందించిన కలెక్టర్ క్షేత్రస్థాయి విచారణకు తహసిల్దార్ కు ఆదేశించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడారు,,కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రజకుల కులవృత్తి కోసం నాటి తెలుగుదేశం ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి మొలంగూర్ గ్రామంలో ధోబిగాడ్ నిర్మాణం చేసి రజకులకు అండగా నిలిచిందనన్నారు.సర్వే నెంబర్ 782లో కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ లో నివాసం ఉండే అగ్రకులానికి చెందిన వ్యక్తి ధోబి గాడ్ ను ధ్వంసం చేసి లక్షల రూపాయలకు విక్రయించి రజక కులస్తులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు.ప్రస్తుతం అట్టి భూమిని గ్రామంలో ఓవ్యక్తి లక్షల రూపాయలకు కొనుగోలు చేసి ఇల్లు నిర్మాణం చేస్తున్నాడని లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో రజకుల కులవృత్తి కోసం నిర్మించిన ధోబి గాడ్ ధ్వంసం చేసి రజకుల జీవనోపాధి లేకుండా చేసిన వ్యక్తిపై చట్టపరంగా న్యాయపరంగా క్షేత్రస్థాయి విచారణ చేసి రజక కులస్తులకు తగిన న్యాయం చేయాలని రజక సంఘం నాయకులు కులస్తుల ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి క్షేత్రస్థాయి విచారణ చేయాలని శంకరపట్నం తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# కంబాళాపురంలో వైభవంగా మునీశ్వరుల పూజలు



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 14 :** శ్రీరంగాపురం మండలంలోని కంబాళాపురం గ్రామ మునీశ్వర ఆలయంలో సోమవారం భక్తులు పూజలు నిర్వహించడం జరిగింది.ఆలయ ప్రాంతమంతా కళాకారుల భజన సంకీర్తనతో మార్మోగాయి.ఆలయంలో వివిధ అభివృద్ధి పనులకు సహకరించిన దాతలను గ్రామస్తులు సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**–హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు...**

**హనుమకొండ జులై 14(మనవార్త ప్రతినిధి):** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రజలు అందించిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాకు చెందిన ప్రజలు 206 అర్జీలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను పరిష్కరించడంలో అధికారులు ఆలస్యం చేయొద్దన్నారు.ప్రజావాణి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్,డిఆర్డీవో మేన శ్రీను,హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ కే. నారాయణ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో తో ఉండాలి



**-ఏసీపీ హన్మకొండ...**

**హనుమకొండ జులై 14(మనవార్త ప్రతినిధి):**సోమవారం హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లకు హన్మకొండ ఏసీపీ నర్సింహారావు కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రౌడీ షీటర్లు భూతగాదాలు కొట్లాటలు బెదిరింపులకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై పీడియాక్ట్ నమోదు చేస్తామని,చిన్న పెట్టి కేసులలో కూడా తల దూర్చకుండా సత్ప్రవర్తనతో ఉండాలని హెచ్చరించారు ఇట్టి కౌన్సిలింగ్ లో హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ ఎస్సైలు కిషోర్ సతీష్ లు ఉన్నారు

## బాణామతి చేస్తున్నాడని యువకుడి హత్య



**జహీరాబాద్, జులై 14 (మన వార్త):** మృతుడు మహమ్మద్ తాజుద్దీన్ జహీరాబాద్ అనే యువకుడు అమావాస్య, పున్నమికి బాణామతి చేస్తున్నాడనే అనుమానంతో, మహమ్మద్ హాసన్ ఖురేషి జహీరాబాద్ అనే వ్యక్తి తన మిత్రుడైన షేఖ్ ముక్రం తో కలిసి మృతుడు తాజుద్దీన్ ను హత్య చేసినట్లు జహీరాబాద్ డిఎస్పీ సైదా మీడియా సమావేశంలో తెలిపారు. సోమవారం జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ సిఐ ఎస్ శివలింగం, ఎస్ఐ కె వినయ్ కుమార్ తో కలిసి డిఎస్పీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి హత్యా వివరాలు వెల్లడించారు. యండి హాసన్ ఖురేషి, షేఖ్ ముక్రమ్ లు కలిసి నీతో మాట్లాడేది ఉందని ఈ నెల తేది 12 న తాజుద్దీన్ ను మోటార్ సైకిల్ పై మధ్యలో కూర్చుండ బెట్టుకుని చెన్నారెడ్డి కాలని పక్కన గల చెరుకు తోటకు తీసుకెళ్లారు. తాజుద్దీన్ చేతులను హాసన్, ముఖ్రం లు తాడుతో కట్టేసి, వెంట తెచ్చుకున్న కత్తితో మెడపై బలంగా నరికారు. తీవ్రంగా గాయాలపాలై చనిపోయిన తాజుద్దీన్ మృత దేహాన్ని హాసన్, ముక్రం, అక్బర్ లు మృతదేహాన్ని కారులో తీసుకెళ్ళి బావిలో వేశారు. తేది 13 ఆదివారం ఉదయం జహీరాబాద్ పోలీసు స్టేషన్ కు వచ్చి తాము చేసిన హత్య నేరం వివరాలు పోలీసులకు చెప్పి లొంగిపోయారు. వీరి ద్వారా పూర్తి సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని గుర్తించి హత్య కేసు నమోదు చేశారు. నేరస్థుల నుండి ఒక కారు, 3 సైకిల్ మోటార్లు, కమ్మకత్తి, 3 సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు డిఎస్పీ వెల్లడించారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించలి



**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జులై 14 మనవార్త**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30,భూ సమస్యలు 25,ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతర శాఖలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలి



**ఆదివాసి సంక్షేమ పరిషత్**

**ములుగు జులై 14 మనవార్త**

సోమవారం రోజున ములుగు జిల్లా కలెక్టరేట్లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కు షెడ్యూల్ ప్రాంతాల సమస్యలు పరిష్కరించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా నాయకులు కలిసి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు వర్తింపజేశాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతాలలో రాష్ట్ర గవర్నర్ సంప్రదించి ఆదివాసి అభివృద్ధి,శాంతి భద్రతలు, నిబంధనలు రూపొందించడానికి రాష్ట్ర గవర్నర్ కు అధికారం ఇవ్వడం జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదివాసులపై ఆదివాసి జీవన విధానాన్ని సంస్కృతి,సాంప్రదాయాలు విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసి జీవన మరణ పోరాటంలోనికి నెట్టివేసింది.ఆదివాసి చట్టాలను కాపడతామని చెబుతూనే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు హక్కులు కల్పించడానికి ఈ తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకటాపురం మండల ఏజెన్సీ ప్రాంతాలు ముత్తారం, శాంతినగర్,కలిపాక,కల్వర్టు,రోడ్డు సమస్యలను పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ కు విన్నవించడం జరిగింది.షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టాలు, హక్కులు, సమస్యలు పరిష్కరించాలని చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,మంగపేట మండల అధ్యక్షులు కుర్సం శివశంకర్, సోడి గోపి,బాడిశ కన్నయ్య, కుర్సం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడికి లైట్లు వితరణ..



**ఇల్లంతకుంట జూలై 14 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో సోమవారం పెద్దమ్మ,దుర్గమ్మ దేవాలయాలకు నాలుగు ఎల్ఈడి లైట్స్ అందించిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ కుర్ర శ్రీకాంత్.ఈ సందర్భంగా గ్రామ ముదిరాజ్ కులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఉపసర్పంచ్ శ్రీకాంత్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కు మతిభ్రమించింది



**-కల్వకుర్తి.జులై 14 మన వార్త ప్రతినిధి...**

**ఘాటుగా విమర్శ చేసిన మార్కెట్ చైర్మన్ మనిషా సంజీవ్ యాదవ్**

కల్వకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కసిరెడ్డి నారాయణరెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కల్వకుర్తిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ మాట్లాడారు.కల్వకుర్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి చేసిన ఆరోపణలపైవారుతీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కల్వకుర్తి అభివృద్ధిని చూసి జైపాల్ యాదవ్ సహించడం లేదని కల్వకుర్తి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. పాత గోడలకు కొత్త రంగులు అని మాట్లాడిన జైపాల్ యాదవ్ అచ్చంపేట, జడ్చర్ల, నాగర్ కర్నూల్ లో వంద పడకల ఆసుపత్రులు ఎప్పుడోపూర్తయికొనసాగుతున్నాయని.. మరి కల్వకుర్తిలో ఎందుకుఇంకాశంకుస్థాపనకుపరిమితమైందని ప్రశ్నించారు. కల్వకుర్తికి 3 పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్ ఏమీ అభివృద్ధి చేశావు చూపించాలన్నారు. నీవు 15 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా 18 నెలల్లో చేసి చూపించారని కొనియాడారు. జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చెరుకూరు వద్ద కె ఎల్ ఐ కాల్వ 50 మీటర్లు తీస్తే నాగిళ్ల వరకు సాగునీరు అందేవని 50 మీటర్ల కాలువ తీయడానికి నీవు నిధులు మంజూరుచేయించలేకపోయావని విమర్శించారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం బ్లాక్మెయిల్ చేయడం తప్ప నువ్వు కల్వకుర్తికి చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తిని మోడల్ నియోజకవర్గంగా రూపు దిద్దుతారని చెప్పారు. సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉన్నారు.

## డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ మల్లురవి జన్మదిన వేడుకలు ఘనంగా



**తలకొండపల్లి.జులై 14 మన వార్తా ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఫోరం కన్వీనర్,టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్,నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో నాయకులతో కలిసి ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కోసి డాక్టర్ మల్లు రవి కి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా డోకూరు ప్రభాకర్ రెడ్డిమాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడానికి శక్తివంచన లేకుండా కృషిచేసిన క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్ సైనికుడు మల్లురవి అని అన్నారు.ప్రజా పాలనలో నాగర్ కర్నూల్ పార్లమెంటుతోపాటు కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించే గొప్ప నాయకుడనిపేర్కొన్నారు.డాక్టర్ మల్లు రవి గారు నిండు నూరేళు ఆయురారోగ్యాలతో జీవించి కాంగ్రెస్ పార్టీకి విశిష్ట సేవలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,ఏఎంసీ డైరెక్టర్ అజీమ్,కాంగ్రెస్ నాయకులు పయ్యావుల రమేష్,రవీందర్ యాదవ్,దేవిడ్,రేణు రెడ్డి,డిగ్రీ కృష్ణ,విష్ణు గౌడ్,రాజేందర్ నాయక్,ఆరిఫ్,జనార్ధన్ రెడ్డి,పుట్ట పాండు,పోతుగంటి గణేష్,బోల్లయాదగిరి,మచ్చేందర్,పబ్బ వెంకటయ్య,పవన్ వాల్మీకి,భాస్కర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ లోకి లీలా గోపి చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్...



**-కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులను గుండెల్లో పెట్టి చూసుకుంటా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు...**

**నిజాంపేట జూలై 14 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండలంలోని జడ్చెరువు తాండ గ్రామంలో ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ సోమవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు మాట్లాడుతూ పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్న మోహన్ నాయక్ రాజకీయంలోకి రావడం చాలా శుభ పరిణామం ఇలాంటి సేవలు మరిన్ని చేస్తూ ముందుకు సాగాలని ఆయన కోరారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు కొంతమంది పార్టీలకు వస్తూ మళ్లీ వెళ్లిపోతున్నారని, ఇదంతా ప్రయాణంలో కొంతమంది బస్సు ఎక్కడ మరి కొంతమంది బస్సు దిగడం జరుగుతుంటుందని నాతో సేవ చేసేందుకు కలిసి రావడం మంచి వారు నాతో ఉండడం చాలా సంతోషమని ఆయన తెలిపారు, కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని మెదక్ రామయంపేట్ నియోజకవర్గ ప్రజలు మైనంపల్లి కుటుంబానికి బిక్ష పెట్టారని వారిని కడుపులో పెట్టి చూసుకుంటానని ఆయన తెలిపారు, మైనంపల్లి కుటుంబం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని ఏడుపాయల వన దుర్గ మాత అమ్మవారినీ ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి దర్శించుకోలేరని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పిలిపించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి 35 వేల కోట్ల నిధులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 29 వేల కోట్ల రూపాయలు మెదక్ చర్చికి కేటాయించడం జరిగిందని బిఆర్ఎస్ అంటే అవసరానికి వాడుకొని అవసరం తీరాక వదిలి పెట్టే వారని, ఆంధ్రా వాళ్లతో స్నేహం చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ కాదని ఆయన ప్రశ్నించారు, మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడి చేయడం పార్టీ వ్యక్తిగతంగా మాట్లాడితే ఎంతటి వారైనా సరే వారిపై దాడులకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు, ఈనెల17న మెదక్ జిల్లా కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు ఇన్చార్జి మంత్రి వివేక ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్ నాయక్ తో పాటు సుమారు 2000 మందినీ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు, రానున్న స్థానిక ఎన్నికలు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేశాల ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఉండి పార్టీలో పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, రామయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, నసీరుద్దీన్ పంజా మహేందర్, కొమ్మాటసత్యనారాయణ,చంద్రపాల్, నాగరాజు, దేమే యాదగిరి, కొమ్మాట బాబు, ఆకుల బాలయ్య, బాజా రమేష్, రవీందర్ రెడ్డి, సామల మహేష్, యూత్ అధ్యక్షులు రామచంద్రనాయక్ శ్రీనివాస్ నాయక్, రిషికేష్, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## కల్వకుంట్ల కవిత పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపైన చర్యలు తీసుకోవాలీ



**-కల్వకుర్తి.జులై 14 మన వార్తా ప్రతినిధి...**

**తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్.**

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేక గౌరవంతో మహిళలనుబతుకమ్మగా,గౌరమ్మ, ఇంటి దేవతల పోల్చుకునే మన తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మని తన తలపై ఎత్తుకొని దేశ, విదేశాలకు బతుకమ్మని మన తెలంగాణ సంస్కృతి ,సాంప్రదాయాలని పరిచయం చేసి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మహిళలను ఏకం చేసి ఉద్యమంలోఉద్యమకారులతో సమానంగా మహిళలను ఉద్యమంలో తీసుకువచ్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పాటుపడిన ఉద్యమకారిని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత గారి పైన మరియు తెలంగాణ ఆడవారి పట్ల తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే తెలంగాణ రాష్ట్ర మహిళలందరికీ క్షమాపణ చెప్పాలని దారమోని గణేష్ డిమాండ్ చేశారు.మొన్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవితక్క గారి పైన కంచం ,మంచం అనే తీవ్ర పదజాలంతో వ్యక్తిగత విమర్శలు చేసిన ఎమ్మెల్సీ చింతపండు నవీన్ ని తన ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేసి వెంటనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కకు క్షమాపణ చెప్పడంతో పాటు యావత్ తెలంగాణ మహిళలకి మళ్ళీ ఇలాంటివి మాట్లాడకుండా బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ గౌడ్, పెరుమాళ్ళ కృష్ణ, శ్రీను, సన్నీ, నాగరాజు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.